TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :02 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.27.07.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెూటల్ తాజ్ కృష్ణలో ఇప్పాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్‌సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు.

కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్‌రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక



నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హెూదాల్లో జైపాల్‌రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ప్రాధాన్యతను గుర్తించి ఒక చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్‌లో రాణించిన ఎంతో మంది గొప్ప మేధావులతో ఆయనకు ఏనాడూ వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నేత జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. చివరి శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై ఆయన ఎక్కువగా ఆలోచించేవారని గుర్తు చేశారు.

## కేంద్ర వైఖరి వల్లే యూరియా లోటు : మంత్రి తుమ్మల




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే రాష్ట్రంలో యూరియా లోటు ఏర్పడిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి నెల రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాకపోవడం వల్లే ఈ పరిస్థితులు వచ్చాయని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఎరువుల సరఫరాపై మంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్రం రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వానకాలం సీజన్‌కు కేటాయించిందని చెప్పారు. ఏప్రిల్ 2025 నుంచి జూన్ 2025 వరకు మొత్తం 5.00 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్రం చెప్పిందని గుర్తు చేశారు. ఈ మూడు నెలల్లో రాష్ట్రానికి కేవలం 3.07 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని తెలిపారు. దీంతో మొత్తం 1.93 మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సరఫరా పెంచాలంటూ ఇప్పటికీ ఐదుసార్లు లేఖలు రాసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కేంద్ర మంత్రులను కోరారని గుర్తు చేశారు. ఇప్పటి దాకా ఏర్పడిన 1.93 లక్షల మెట్రిక్ టన్నుల లోటుతోపాటు జులై మాస ంలో ఇంకా సరఫరా కావాల్సిన 0.44 మెట్రిక్ టన్నుల ఎరువులను, ఆగస్టు నెలవారీగా కేటాయింపులతో కలిపి సరఫరా చేయాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి మరో లేఖ రాశారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు అమ్మకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రికార్డులు సరే.. మారిందేంటి?

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఇందిర, మోడీ వీరిద్దరూ పూర్తి భిన్నమైన పరిస్థితులలో పాలనా బాధ్యతలు స్వీకరించారు. ఇందిర 1966 ఎన్నికలలో గెలవలేదు. లాల్ బహదూర్ శాస్త్రి మరణంతో ఆమెను ప్రధాని పదవి వరించింది. అప్పుడు ఇందిరకు రాజకీయాలు పూర్తిగా కొత్త. పార్లమెంటులో భయపడుతూ కన్పించే వారు. పెద్దగా మాట్లాడే వారు కూడా కాదు. సోషలిస్ట్ నాయకుడు రామ్ మనోహర్ లోహియా ఆమెను 'మాట్లాడని బొమ్మ' అని పిలిచే వారు. ఆమె అధికారం చేపట్టే నాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పి ఉంది. వృద్ధి రేటు ప్రతికూలంగా.. అంటే -2.6 శాతం ఉంది. యుద్ధం, కరువు, ఆహార కొరత, 19 నెలల కాలంలో ఇరువురు ప్రధానుల మరణం వంటి అననుకూల పరిస్థితుల కారణంగా దేశం బలహీనపడింది. అలాంటి రాజకీయ పరిస్థితులలో ప్రధాని పదవిని చేపట్టిన ఇందిర క్రమంగా అత్యంత శక్తివంతురాలైన నేతగా ఎదిగారు.

2014లో మోడీ అధికారంలోకి వచ్చే నాటికి పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఆ నాడు జరిగిన ఎన్నికలలో బీజేపీ పూర్తి మెజారిటీ సాధిం చింది. ఇంది రతో పోలిస్తే ఆయన పెద్దగా సమస్యలను ఎదుర్కోలేదు. ఆర్థిక వృద్ధి రేటు కూడా 6.5 శాతంగా నమోదైంది. ఇందిర హయాంలో కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటులో అత్యధిక స్థానాలు ఉండేవి. ఆ మెజారిటీతో ఆమెలో నియంతృత్వ పోకడలు అంకురించాయి. న్యాయస్థానం తన ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పుతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇందిర, దేశంలో 1975 జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రతిపక్ష నేతలం దరినీ శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపారు. రాజ్యాంగం అనేదే లేకుండా చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరిం చారు. చివరికి ప్రజా గ్రహానికి గురై అధికారాన్ని కోల్పో యారు. 21 నెలల ఎమర్జెన్సీ పాలన అనంతరం అధికారాన్ని కోల్పోయిన ఇందిర, 1977 ఎన్నికలలో తిరిగి అధికారాన్ని చేపట్టి ఏడు సంవత్సరాలు ప్రధాని పదవిని నిర్వహించారు.

1974లో (పోఖ్రాన్-1) ఇందిర దేశానికి అణ్వస్త్ర హెూదాను ప్రకటించారు. కానీ మోడీ హయాంలో 2019లో పుల్వామాలోనూ, 2025లో పహల్గాంలోనూ ఉ గ్ర దాడులు జరిగాయి. దేశంలో ఉగ్ర దాడులు జరిగిన ప్రతిసారీ పాకిస్తానే బాధ్యురాలంటూ నిందించడం మినహా ఇలాంటి ఘటనలను నివారించే ప్రయత్నమేదీ జరగడం లేదు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టడంలో కూడా మోడీ వైఫల్యం కన్పిస్తోంది. ఇక ఆర్థిక విషయాలలోకి వస్తే ఇద్దరి మధ్య అనేక సారూప్యతలు కన్పిస్తాయి. ఇందిరకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఆ తర్వాతి కాలంలో ఆమెనే అనుసరించారు. మోడీ మణిపూర్‌లో జాతుల ఘర్షణలను నివారించడంలో ఘోరంగా విఫలమయ్యారు. విదేశాంగ విధానంలో ఇందిర వ్యూహాత్మకంగా వ్యవహరించారు. భద్రతకు సంబంధించి నాటి సోవియట్ యూనియన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మోడీ విదేశాలతో సరైన దౌత్య సంబంధాలు నెలకొల్పుకోలేక పోతున్నారు. చైనా, పాకిస్తాన్‌తో నెలకొన్న సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉ



న్నాయి. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహెూమాన్ని ఖండించే పరిస్థితి లేదు. విదేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయి. తాజాగా బ్రిటన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం కూడా ఇలాంటిదే. ఇక అమెరికా విషయంలో సరేసరి. ట్రంప్ పెడుతున్న షరతులన్నింటికీ తలవంచడం మినహా చేస్తున్నదేమీ లేదు.

అప్రజాస్వామిక చర్యలు

రెండుసార్లు పార్లమెంటులో పూర్తి మెజారిటీ సాధించి తిరుగులేని అధికారాన్ని చెలాయించిన నరేంద్ర మోడీకి గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో ప్రజలు షాక్ ఇచ్చారు. బీజేపీని మెజారిటీకి ఆమడ దూరంలో నిలబెట్టారు. తెలుగుదేశం, జేడీయూ వంటి మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని నెట్టుకురావాల్సిన పరిస్థితిని కల్పించారు. అయినప్పటికీ మోడీ ఏ మాత్రం చలించడం లేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం, విమర్శకుల నోరు మూయించడం వంటి అప్రజాస్వామిక చర్యలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేశారు. మీడియాపై నియంత్రణ, పర్యవేక్షణ పెరిగాయి. సామాజిక మాధ్య మాలపై కన్నెర్ర చేస్తున్నారు. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దాడులు, నిర్బంధాలు, వేధింపులు పెరిగిపోయాయి.

నేరాలు పెరిగాయి

డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాష్టీకాలు, దౌర్జన్యాలు పెచ్చరిల్లిపోయాయి. నేరాల సంఖ్య మునుపెన్నడూ లేని విధంగా పెరిగింది. బుల్‌డోజర్ విష సంస్కృతి తెర పైకి వచ్చింది. మైనారిటీల ఆవాసాలను కూల్చివేయడం, అడ్డువస్తే అరెస్ట్ చేయడం నిత్యకృత్యమయ్యాయి. నాడు ఇందిర కానీ, నేడు మోడీ కానీ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చేశారు. రాష్ట్రపతులు, గవర్నర్లను రబ్బరు స్టాంపులుగా మార్చేశారు. ఇందిర హయాంలో వీవీ గిరి వంటి రాష్ట్రపతులు ఆమె చెప్పిన ప్రతి దానికీ తల ఊపేవారు. ఇప్పుడు మోడీ పాలనలోనూ అంతే.

## బీఆర్ఎస్ హయాంలోనే స్వర్ణయుగం



చర్లపల్లి :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన కాలం సంక్షేమానికి స్వర్ణయుగంలా నిలిచిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన ప్రసంగించారు. కేంద్రం సహకారం లేకుండానే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత బీఆర్ఎస్‌దేనని తెలిపారు. రైతుబంధు ద్వారా రూ.73 వేల కోట్లు రైతులకు అందించామని, తలసరి ఆదాయంలో దేశంలో తొలి స్థానానికి చేరామని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని నాలుగేండ్లలో పూర్తిచేయడం కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. లక్షల ఎకరాలకు సాగు నీరు, వేల గ్రామాలకు తాగునీరు అందించామన్నారు. నల్లగొండలో ఫ్లోరోసిస్‌తో చిన్నారులు చనిపోతే ఎవరిది బాధ్యత? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందిచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, 25 లక్షల మంది కౌలు రైతులకు రైతుబంధు.. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు నిలిపేశారని, ప్రజల్ని మోసం చేశారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ కుట్రలకు బలి కాకుండా నిజాలు తెలుసుకోవాలన్నారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబుతామని హెచ్చరించారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు.

బనకచర్ల నీటి దురభిప్రాయాన్ని తిప్పికొట్టాలి : ఎమ్మెల్యే హరీశ్‌రావు

బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు గోదావరి నీటిని తరలించే కుట్ర జరుగుతోందని, దాన్ని అడ్డుకోవాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సదస్సులో పాల్గొన్న ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బనకచర్ల ప్రాజెక్టు గురించి వివరించారు. "బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా 200 టీఎంసీల నీటిని తరలించాలన్నది తెలంగాణ హక్కును హరించే కుట్ర. 2018లో చంద్రబాబు కాళేశ్వరం నిలిపేయాలని లేఖ రాశారు. డిండి, పాలమూరు ప్రాజెక్టులను కూడా ఆపాలని అప్పుడు ఏపీ ప్రభుత్వం లేఖలు రాసింది. ఇప్పుడేమో రెండు కండ్ల ఆటలా నటిస్తున్నారు" అని విమర్శించారు. తెలంగాణకు గోదావరిలో 967 టీఎంసీలు హక్కుగా లభించాయని తెలిపారు. "బీఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండానే బనకచర్లను తెరపైకి తెస్తున్నారు. ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, దేశపతి శ్రీనివాస్, రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు పనులపై దృష్టి సారించండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మామునూరు ఎయిర్‌పోర్టు పనులపై దృష్టి సారించాలనీ, పనుల్లో వేగం పెంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి, మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ పరిధిలోని జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలనీ, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను సీఎం ఆదేశాల మేరకు వారంలో ఒకటి, రెండుసార్లు సందర్శించాలని సూచించారు. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. అందులో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్, ఎంపీ పి. బలరాం నాయిక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్, రాహుల్ శర్మ, రిజ్వాన్ భాషా షేక్, ఆయా జిల్లాల ఎస్పీలు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. మామునూరు ఎయిర్ పోర్టు నిధులు కేటాయించి నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ ఆస్పత్రులను కలెక్టర్లు, ఉన్నతాధికారులు ప్రత్యేకంగా



పరిశీలిం చాలన్నారు. వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి డీపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచిం చారు. ఎయిర్‌పోర్టుకు అవసరమైన భూమిని యుద్ధ ప్రాతిపదికన సేకరించాలనిసూచించారు. భూ సేకరణకు ఆర్థిక ఇబ్బందులు లేవనీ, రెండు రోజుల క్రితం రూ. 205 కోట్లను విడుదల చేశామని తెలిపారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి ప్రగతి జరుగు తుందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## జీతం చెల్లించండి..లేదంటే జైలుకెళ్లండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గతంలో ఆదేశించిన మేరకు పిటిషనర్‌కు రెండు నెలల్లోగా వేతన బకాయిలను చెల్లించాలనీ, లేనిపక్షంలో జైలుకెళ్లాలని కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ యాదగిరిని హైకోర్టు ఆదేశించింది. ఈసారి జీతం చెల్లించకపోతే రెండు నెలలు జైలు శిక్షతోపాటు రూ.2 వేలు జరిమానా చెల్లించాలంది. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మోడల్ డిగ్రీ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావును తొలగించడాన్ని సవాల్ చేసిన కేసులో హైకోర్టు గతంలోనే తప్పుపట్టింది. పూర్తి వేతనం చెల్లించాలనే ఆదేశాలను అమలు చేయలేదంటూ పిటిషనర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందనీ, మరోసారి ఉత్తర్వుల అమలుకు గడువు ఇస్తున్నామని జస్టిస్ పి. మాధవీదేవి చెప్పారు. ఈసారి మెడికల్ మినహా జీతం బాకీలు చెల్లించాలని, లేనిపక్షంలో జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీర్పులో పేర్కొన్నారు.

ఎంప్లాయిస్ కమ్యూటేషన్ విధానం కరెక్టే

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు కమ్యూటేషన్ విధానంలో తీసుకున్న డబ్బును 15 ఏండ్ల గడువులో వాయిదాల పద్ధతిపై చెల్లించాలనే నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని హైకోర్టు వెల్లడించింది. కమ్యూటేషన్ పెన్షన్ రూపంలో ఏకమొత్తంలో తీసుకున్న డబ్బును అసలు, వడ్డీలతో కలిపి 11 ఏండ్ల మూడు నెలలు మాత్రమే వసూలుకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ రిటైర్డు ఉద్యోగులు వేసిన వంద పిటిషన్లను కొట్టివేసింది.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

## పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది.

## 62 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

జగిత్యాల అమృత్ తెలంగాణ జూలై 26 : గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం రోజున ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో అర్హులైన 4,468 లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా 62 మంది లబ్దిదారులకు 62,07,192 విలువగల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా



చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎంపిడిఒలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా భాజపా ఎస్సీ మోర్చా కోరుట్ల నియోజక వర్గానికి దక్కేనా ?

## జిల్లా అధ్యక్ష పదవిని కోరుతున్న బత్తుల శ్రీనివాస్!

## 25 సం"ల పార్టీ సేవలను పార్టీ గుర్తిస్తుందనీ ఆకాంక్ష!




బత్తుల శ్రీనివాస్

జగిత్యాల, అమృత్ తెలంగాణ జూలై 26: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, జిల్లాలో అధిక సీట్లు కైవసం చేసుకునే లక్ష్యంతో భాజపా వివిధ మోర్చాలకు జిల్లా అధ్యక్షులను నియమించనుంది. ప్రస్తుతం జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఆసక్తి కరమైన చర్చ జరుగుతోంది. జగిత్యాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష పదవిని కోరుట్ల నియోజకవర్గం దక్కించుకుంటుందా? లేదా? అనే చర్చకు తెరలేపారు బత్తుల శ్రీనివాస్. ఈ కీలక పదవి తన నియోజకవర్గానికి దక్కాలని శ్రీనివాస్ బలంగా ఆశిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గం నుండి బత్తుల శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతూ, పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారు. బత్తుల శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం 1999లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ )తో మొదలైంది. ఆ కాలంలో ఆయన మెట్‌పల్లి ఖండ ధర్మ జాగరణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. 2003 నుంచి ఆయన భారతీయ జనతా పార్టీ లో చేరి నిరంతరం పనిచేస్తూన్నారు.క్రమ శిక్షణ కలిగిన నేతగా పార్టీ లొ మంచి గుర్తింపు పొందారు. వివిధ స్థాయిల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండల యువమోర్చా అధ్యక్షుడిగా రెండుసార్లు , మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు సమర్ధవంతం పనిచేసి , పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆయన ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ, జిల్లాలో ఎస్సీ మోర్చా కార్యకలాపాలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తన సుదీర్ఘ అనుభవం, నిస్వార్థ సేవ, మరియు ఎస్సీ వర్గాల పట్ల తనకున్న నిబద్ధత దృష్ట్యా, జగిత్యాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష పదవి కోరుట్ల నియోజకవర్గానికి దక్కుతుందని, తద్వారా ఆ పదవి తనకు లభిస్తుందని బత్తుల శ్రీనివాస్ బలంగా ఆశిస్తున్నారు. పార్టీ త్వరలోనే పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, ఎస్సీ మోర్చా ఎవ్వరిని వరిస్తుందో? వేచి చూడాలి మరి....

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం -ఆత్మహత్యలను అరికడుదాం అనే దానిపై అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

## వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు-విద్యార్థులకు బహుమతులు

## ప్రతినిధులకు శాలువాలతో ఘనంగా సన్మానం




సిగరెట్ పట్టడంతో ఊపిరితిత్తులు ఎలా చెడిపోతాయో పైన రెడ్ కింద బ్లాక్ కలర్ తో, స్వచ్ఛమైన గాలిని మాత్రమే పీల్చుకొని, పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే ఊపిరితిత్తులు ఎలా ఉంటాయో పచ్చటి ఆకుల రూపంలో చిత్రపటం గీసిన బాలిక




విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సాప పండరి,




వ్యసనాలపై గ్రామంలో విద్యార్థుల చేత భారీ ర్యాలీ

నిర్మల్ జిల్లా కుబీర్ జులై 26 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని పార్డి-బి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ సిగరెట్, గంజాయి, గుట్కా, ఆల్కహాల్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, యువత మత్తు పదార్థంతో జీవితం- చిత్తు చేసుకోవద్దని ఈ వ్యసనాలతో గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, పాడైపోయి పలు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, కాదని మనకు ఏదైనా ప్రమాదం జరిగితే, తల్లిదండ్రులు తట్టుకోలేరని, “"""సమాజంలో కూడా వ్యసనాలపై మార్పు రావాలనే ఉద్దేశంతో,విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.""""""" “""""మత్తుకు యువత జీవితం-చిత్తు కావద్దు""""అనే అంశంపై వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆర్గనైజేషన్ తరపున అందజేశారు. నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ సామాజిక సేవకులు లక్ష్మణరావు పటేల్ విద్యార్థులను ఉద్దేశించి కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, “"""తల్లిదండ్రుల మీద దయలేని పుట్టనేమి వాడు గిట్టనేమి"""అంటూ చక్కని పద్యాలతో విద్యార్థులకు హితవు పలికారు. కుబీర్ మండల వైస్ చైర్మన్ గాంధారి సాయినాథ్ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహితులతో కలిసి ఉండాలని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థికి 1116 రూపాయలు బహుమతిగా ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, రాజేశ్వర్, పోశెట్టి, కవిత, SJWHRC ప్రతినిధులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పూర్వ ప్రాథమిక విద్య ,పిల్లల మేథోశక్తిని పెంచుతుంది

## ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ





పిల్లలతో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ, కార్యకర్త అనురాధ,

మెట్ పల్లి: అమృత్ తెలంగాణ జూలై 26 మెట్ పల్లి ఐసిడిఎస్ ఆఫీస్ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని కాశీ భాగ్ అంగన్వాడి సెంటర్ లో కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి టీచర్ అనురాధ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నీలం రంగును పరిచయం చేయడం జరిగింది. సూపర్వైజర్ ప్రతిభ మాట్లాడుతూపూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేథోశక్తిని పెంచుతుందనీ అన్నారు. ఈ విధంగా కలర్లను వస్తువులతో ఆకట్టుకునేలా చేసి బోధిస్తే పిల్లల మేథోశక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి కార్యకర్త అనురాధ, ఆయా స్వరూప, తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జూలై 26 మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన నేరెళ్ల సుభాష్ గౌడ్ జగిత్యాల జిల్లా ఐ జే యు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా డబ్బా గ్రామంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, డబ్బా విడిసి చైర్మన్ జాన శంకర్, నేరెళ్ల సత్యం గౌడ్, గుండు రమేష్, గోపి రాజేందర్, డాక్టర్ శ్రీధర్, కోటి అరుణ్, లు సన్మానం చేశారు



సుభాష్ గౌడ్ ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్, VDC అధ్యక్షులు జానా శంకర్.కాంగ్రెస్ నాయకులు

# దేశ సైనికుల సత్తాను చాటిన కార్గిల్ : ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : భారత దేశ సైనికుల సత్తా ఏంటో పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. కార్గిల్ విజయ దివస్ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల కార్గిల్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద బిజెపి పార్టీ శ్రేణులు, మాజీ సైనికులతో కలిసి అమరవీరు లకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 ఏళ్ల క్రితం పాకిస్తాన్ సైనికులతో దేశ సైనికులు వీరోచితంగా పోరాడి కార్గిల్ విజయాన్ని సాధించి పెట్టారని అన్నారు. ఈ యుద్ధంలో ఎంతోమంది దేశ సైనికులు అమరులయ్యారని, వారి త్యాగం ఎన్నటికీ వృధా పోదని పేర్కొన్నారు. కుటుంబాలను సైతం లెక్కచేయకుండా



దేశ రక్షణకు సైనికులు చేస్తున్న కృషి గర్వకారణమని అన్నారు. ఎప్పుడు శాంతిని కోరుకునే భారతదేశం ప్రపంచమంతా శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షిస్తుందన్నారు. మన రక్షణ కోసం అమరులైన వీర సైనికులకు నివాళులర్పించడం ప్రభుత్వం ద్వారానో, లేదా పార్టీలు ద్వారానో కాకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు.. జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం. ఆకుల ప్రవీణ్.లాలా మున్నా. వేద వ్యాస్ జోగు రవి.దినేష్ మతోలియ. గందె కృష్ణ. గందే విజయ్ రాజేష్ .మాజీ సైనికులు, ఎన్.సి.సి క్యాడేట్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్....



హైదరాబాద్ జూలై 25 అమృత తెలంగాణ తెలంగాణా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు జి వివేక్ వెంకటస్వామి,ని సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన దళితసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కలిసి దళితుల సమస్యలపై. మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా అధ్యక్షులు దిగంబర్ కాంబ్లె పాల్గొన్నారు.

# వైద్యం పొందుతున్న దనే వినాయక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని డోంగుర్గం గ్రామానికి చెందిన దనే వినాయక్, కు ఆరోగ్యం బాగాలేక నిమ్స్ ఆస్పత్రి హైదరాబాద్ లో వైద్యం పొందుతూ ఉండడంతో విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి, శనివారం రోజు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే,తో పాటు డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# కోయ వేల్పుల జాతరల గుడులను అభివృద్ధి చేయాలి

తాడ్వాయి : అమృత్ తెలంగాణ: ములుగు జిల్లాలో ఉన్న కోయ వెల్పుల జాతరల గుడులను, మేడారం జాతరతో పాటుగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి మహిపతి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మహిపతి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కోసం 100 కోట్ల నిధులు కేటాయించడం పట్ల జిల్లా గిరిజన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూనము అని అన్నారు. అలాగే జిల్లా లో ఉన్న కోయ వేల్పుల జాతరలో గుడుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు,... అందిస్తున్న ఘనత రేవంత్ ప్రభుత్వానిదే.

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్



చాక్ పెల్లి సురేందర్,

నిర్మల్ జిల్లా జులై 26 అమృత్ తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తూ, సన్న బియ్యాన్ని అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని శనివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ ఎల్లారెడ్డిలో మతిస్థిమితం పోయి ప్రజా ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షలు ఆరోగ్యశ్రీ, వంటి ఆరు గ్యారంటీలను అమలుపరిచి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, కాంగ్రెస్ పార్టీకి , రేవంత్ రెడ్డికి సారంగాపూర్ మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సోది చెప్పే కేటీఆర్ ఎన్నికల సమయంలో మీరిచ్చిన హామీల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రుణమాఫీ, ఇల్లు కట్టుకుంటే ఐదు లక్షలు, లాంటి అనేక పథకాలకు హామీలు ఇచ్చి ప్రజల గొంతు కోసింది మరిచిపోయారా అని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వక అవమానపరిచింది మీరు కాదా అని చురుకలు అంటించారు. బీసీ వర్గానికి మీ ప్రభుత్వం గొర్రెలు బర్రెలు పంపిణీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుందని, బీసీలకు అధికారాన్ని ఇచ్చే ఆలోచనలు కాంగ్రెస్ ఉంటే, గొర్రెలు బర్రెలు ఇచ్చి అధికారాన్ని మాత్రం దొరలు దక్కించుకున్నారు. అధికారం పోయి, మతిభ్రమించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం....

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేరేలా, ముధోల్ నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ వేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 26 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్లి, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. సొంత ఇల్లు లేని పేదలందరికీ గృహ వసతి కల్పించడం సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తాయని తెలిపారు. కుటుంబానికి సొంత ఇల్లు లేనివారికి గుడిసెలలో తాత్కాలిక ఇళ్లలో నివసించే వారికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన రేషన్ కార్డులతో పేదలకు ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అందుతాయి: -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వ పథకాలు అన్ని పేదలందరికీ మరింత మెరుగ్గా అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రైతువేదికలో పలువురు అర్హులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులతో పేదలకు ఎంతగానో లాభం కలుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, పేదలకు అందరికి సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వ శ్రీకారం చుట్టింది అని చెప్పారు. పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ముందస్తు చర్యలు తీసుకోవాలి. అధికారులతో ప్రత్యేక అధికారి హరికిరణ్ సమీక్ష



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ,జిల్లాలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మ్యాన్‌హోల్స్, డ్రైన్లు, చెరువులు, ప్రాజెక్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో చెరువుల వద్ద చేపల వేటకు ప్రజలు వెళ్లకుండా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు హెచ్చరికలు ఇవ్వాలని, ఆడియో ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువుల వినియోగంపై పర్యవేక్షణ ఉండాలని, యూరియాను వ్యవసాయానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 24/7 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,ఆర్డీవోలు రత్నకళ్యాణి,కోమల్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అర్హులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్దిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ పడిగెల భూమన్న భూషణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని కార్గిల్ యుద్ధంలో దేశానికి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ

'కార్గిల్ విజయ్ దివస్'కు 26యేళ్లు నిండాయాని అన్నారు. ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి కార్గిల్ కొండల నుంచి శత్రుమూకలను తరిమికొట్టిన సందర్భంగా ప్రతీయేటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటున్నామని ఇవాళ్టితో కార్గిల్ విజయ్ దివస్‌కు సరిగ్గా 26ఏళ్లు నిండాయన్నారు. "కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం, దేశభక్తికి అద్దం పడుతుందని వారి త్యాగాల వల్లనే మనం నేడు సుశాంతంగా జీవించగలుగుతున్నాం అని తెలుపుతూ యువత దేశసేవలో ముందుండాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో RDO స్రవంతి, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, ఎక్స్ సర్వీస్ మెన్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నిర్మల్ జిల్లా ముధోల్ జులై 26 అమృత్ తెలంగాణ ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-2026 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. కళాశాలలో తెలుగు, ఆంగ్లం, మాధ్యమాలలో బోధన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మొత్తం 8 సబ్జెక్టులలో గెస్ట్ లెక్చరర్లు నియమించనున్నారు.

తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమ విభాగంలో తెలుగు1,జంతు శాస్త్రం1, ఆంగ్లము1, ఎకనామిక్స్1, కంప్యూటర్ సైన్స్1, బోటనీ1, కెమిస్ట్రీ1, కామర్స్ 1, సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులలో దరఖాస్తు చేసుకోగలరు

దరఖాస్తుల స్వీకరణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసా లో చివరి తేదీ జూలై 27 సాయంత్రం 5:00 గంటల వరకుగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ కరోళ్ల బుచ్చయ్య తెలిపారు. ఆ తర్వాత జూలై 28 ఉదయం 11:00 గంటలకు ఇంటర్వ్యూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసాలో నిర్వహించి అదే రోజున ఫలితాలు ప్రకటించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా తగిన పత్రాలు సిద్ధం చేసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాల్సినదిగా ఆయన సూచించారు గమనిక: దరఖాస్తుల యొక్క స్వీకరణ మరియు ఇంటర్వ్యూలు గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసా లో జరుగును.

# హెూటళ్లను బేకరీలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఐ గణేష్.... గాంజా, సేవించిన అమ్మిన కఠిన చర్యలు





పలు దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నతధికారి డాక్టర్ జానకి షర్మిల ఆదేశానుసారం నర్సాపూర్ మండలంలో నర్సాపూర్ ఎస్సై గణేష్ తన సిబ్బందితో పాఠశాలలకు దగ్గరలో గల పాన్ షాపులు, బేకరీలు, కూల్ డ్రింక్స్ మరియు కిరాణా షాప్ లలో గాంజా గురించి విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగినది. ఎవరైనా గాంజాను రవాణా చేసిన వాడినా అమ్మిన మరియు నిలువ ఉంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ ఎస్సై తెలిపారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు .

# విపత్కర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలి- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ప్రత్యేక అధికారి హరికిరణ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం చేపట్టిన రక్షణ విన్యాసాలను పరిశీలించిన అనంతరం బోటులో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భయపడాల్సిన అవసరం లేదని విపత్కర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి మట్టం, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై అధికారులను అడిగి తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అధిక వరద ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ : జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ అన్ని తరగతుల్లో కనీసం 15 నిమిషాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.

విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రిమి సంహారక రసాయన మందుల వాడకం తగ్గించాలి



గోవిందరావుపేట :అమృత్ తెలంగాణ: రైతులు వారి పంటలలోకి క్రిమిసంహారక రసాయన మందుల వినియోగం తగ్గించాలని ఏవో మరియు వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఎం ఏవో కె జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రంగపూర్, ముత్తాపూర్ గ్రామంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సభలో వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంఏఓ కె. జితేందర్ రెడ్డి, వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ NGO సీఈఓ రజిత, ఏఈఓ దాదా సింగ్, గోపాల్ రెడ్డి, ట్రైనర్ సాంబయ్య లు వివిధ గ్రామాల రైతులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చని, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి ముందు తరాలవారికి ఆరోగ్యవంతమైన జీవితం అందించాలని కోరారు.

# మహారాష్ట్ర దేశిదారు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్






అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : మహారాష్ట్ర కనికి నుండి భీంపూర్ మండలం పాక్డిగూడ గ్రామానికి అక్రమంగా తెలంగాణలో నిషేధిత దేశదారును తీసుకువచ్చి అమ్ముతున్నరన్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సిఐ డి.సాయినాథ్, ఎస్ఐ పీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధుకర్ లతో కలిసి మహారాష్ట్ర కనికి నుండి అక్రమంగా మోటార్ సైకిల్ పై దేశీదారు తీసుకు వస్తున్న తొడ్సం వెంకట్రావు, ఆత్రం మోతీరామ్ లను ఈ రోజు సాయంత్రం లింగూడ గ్రామ శివారులో అదుపులో తీసుకొని వారి వద్ద నుండి (50) దేశిధారు బాటిల్లను సీజ్ చేయడం జరిగింది. మరియు దేశిదారు తరలించడానికి ఉపయోగించిన బైకును కూడా సీజ్ చేసి వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని , జిల్లాలో ఎక్కడ దేశిధారు ,పేకాట,మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనల మేరకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూనట్లు జైనథ్ సిఐ డి.సాయినాథ్ తెలిపారు. దేశిదారు అమ్ముటకు తరలిస్తున్న ఇద్దరిని చాకచక్యంగా పట్టుకున్న జైనథ్ సి.ఐ డి.సాయినాథ్, ఎస్ఐ పీర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, మధుకర్ లను డిఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు. మండలంలో ఎక్కడైనా దేశీధారు, పేకాట, మట్కా,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే సమాచారం (జైనథ్ సి.ఐ 8712659916, భీంపూర్ ఎస్ఐ 8712659931లకు) ఇవ్వగలరని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ డి.సాయినాథ్ తెలిపారు. – సీఐ జైనథ్

# గంజా గస్తీ కార్యక్రమం - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నేడు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గంజా గస్తీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల, ఇన్స్పెక్టర్లు, SHOలు తమ పరిధిలోని పాఠశాలలు, మరియు ఇంకా ఇతర నివాస స్థలాలకు దగ్గరగా ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముఖ్యంగా మత్తు పదార్థాల విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇన్స్పెక్టర్లు, SHO లు సంబంధిత దుకాణదారులకు గంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించడం అనేది చట్టపరంగా నేరం అని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించినచో తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఒకవేళ మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసు అధికారులు, సిబ్బంది తెలియ జేశారు. ఈ తనిఖీల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు,SHO లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తరోడలో త్రాగు నీటి కోసం రాస్తారోకో..



ముధోల్ : అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో త్రాగు నీటి కోసం కాలనీ వాసులు ఖాళీ బిందెలతో వర్షంలోనే శనివారం ఉదయం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. తమ ఎస్సీ కాలనీ లో గత పది రోజులుగా త్రాగు నీరు రావడం లేదని కాలనీ వాసులు పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది కీ దృష్టికి తీసుకవచ్చిన పట్టించుకోకపోవడంతో స్థానిక ముధోల్, బాసర జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. తమ కాలనీ కీ బోరు బావి చేడి పోయి రోజులు గడుస్తున్నా.. ఏవరూ పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు ఆరోపించారు. తక్షణమే బోరు బావికి మరమ్మతులు చేయించి, త్రాగు నీటిని అందిచాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్సై బిట్ల పెర్సైస్ వెంటనే తన పోలిస్ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు. ఆందోళన కారులతో పోలీసులు మాట్లాడారు. త్రాగు నీటి సమస్య పరిష్కరించే విధంగా సంబందిత అధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు. దీంతో కాలనీవాసులు రాస్తారోకోను విరమించారు. రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోయిన వాహనాల రాకపోకలను పోలీసులు క్లియర్ చేశారు.

# మంత్రి సీతక్క కుమారుడు సూర్య జన్మదిన వేడుకలు




గోవిందరావుపేట:అమృత్ తెలంగాణ: మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతా క్రాంతి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సూర్య జన్మదిన వేడుకలను సెలబ్రేట్ చేసుకున్నారు. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి కేక్ కట్ చేసి, టపాకాసులు కాల్చి సూర్య అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ రాసపుత్ సీతారాం నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దలి నాగమణి, బీసీ సేల్ మండల నాయకులు కడబోయిన రవి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,గాజుల కిరణ్, సురేష్, చింతపండు లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పెళ్లి వార్తలపై నిత్యా మీనన్ వింత రియాక్షన్



అలా మొదలైంది అంటూ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిత్యా మీనన్ అతి త్వరలో మలయాళ నటుడితో ఏడు అడుగులు నడవబోతుంది. వీరిద్దరు కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరి ప్రేమకు ఇరువైపుల పెద్దల నుండి అంగీకారం లభించింది. దాంతో పెళ్లికి సిద్ధం అయ్యారు అంటూ పుకార్లు పెద్ద ఎత్తున షికారు చేస్తున్నాయి. సోషల్ మీడియాలో మరియు మెయిన్ స్ట్రీమ్ మీడియాల్లో కూడా నిత్యా మీనన్ పెళ్లి గురించి పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన నేపథ్యంలో అంతా నిజమే అనుకొని ఏకంగా శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు.. ఆ మలయాళ హీరో ఎవరై ఉంటారా అంటూ గూగుల్ చేస్తున్నారు. నిత్యా మీనన్ పెళ్లి తర్వాత సినిమాలు చేస్తుందా లేదా అనే చర్చ కూడా మొదలు అయ్యింది. ఈ సమయంలో ఆపండ్రోయ్ అంటూ నిత్యా మీనన్ రియాక్షన్ ఇచ్చింది. నాకు తెలియకుండానే నా పెళ్లి చేస్తున్నారా.. మీడియా నిజానిజాలు తెలుసుకుని కథనాలు ప్రసారం చేయాలి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రచారం చేస్తారా? పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. పెళ్లి గురించి ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచన లేదని నిత్యా మీనన్ క్లారిటీ ఇచ్చేసింది. నిప్పు లేనిదే పొగ రాదు అంటారు.. మరి నిత్యా మీనన్ కు ఆ హీరో తో ఎలాంటి వ్యవహారం లేకుంటే ఎందుకు పెళ్లి వరకు పుకార్లు వచ్చాయి అనేది కొందరి అనుమానం. ఆ విషయమై నిత్యా మీనన్ మాత్రం స్పందించలేదు. పెళ్లి వార్తలను కొట్టి పారేసిన ఈ అమ్మడు ప్రస్తుతానికి ప్రేమలో కూడా లేను అన్నట్లుగా పేర్కొంది. తెలుగు తో పాటు తమిళం.. మలయాళంలో కూడా ఒకప్పుడు ఫుల్ బిజీగా ఉన్న నిత్యా ఇప్పుడు మాత్రం కాస్త డల్ అయ్యింది. అందుకే పెళ్లి వార్తలు వచ్చాయని అంటున్నారు. నిత్యా మీనన్ తెలుగు లో భీమ్లా నాయక్ సినిమా చేసింది. ప్రస్తుతానికి ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను ఈమె చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# నిధి ఎక్కడ?.. నభా ఏమైపోయింది?



టాలీవుడ్ తెరకి నిధి అగర్వాల్ .. నభా నటేశ్ ఒకే సమయంలో పరిచయమయ్యారు. నిధి చక్కని కనుముక్కుతీరుతో ఆకట్టుకుంది. 'సవ్యసాచి'లో నిధిని చూసినవాళ్లంతా ఈ మధ్య కాలంలో ఇలాంటి పిల్ల ఇండస్ట్రీకి రాలేదని అనుకున్నారు. దొండ పండులాంటి ఈ పిల్లకి ఢోకా లేదని చెప్పుకున్నారు. ఆ తరువాత చేసిన 'మిస్టర్ మజ్ను' సినిమా కూడా సరిగ్గా ఆడలేదు. అయినా ఏకంగా పూరి సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది. ఇక మరో వైపున 'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన నభా కూడా అటు ఇటు తిరిగి 'ఇస్మార్ట్ శంకర్' ప్రాజెక్టులోకి వచ్చింది. నిధి చూస్తేనేమో సన్నజాజి కి కాస్త ఇటుగా .. సంపెంగకి కాస్త అటుగా అనిపిస్తుంది. ఇక నభా విషయానికి వస్తే చామంతికి .. ముద్దబంతికి అటు ఇటుగా కనిపిస్తుంది. ఇద్దరూ ఈ సినిమాలో అందాలు ఆరబోయడానికి వెనుకాడలేదు .. మొహమాటపడలేదు. ఈ సినిమాలోని మాస్ సాంగ్స్ లో ఈ ఇద్దరూ కలిసి చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ ను నమోదు చేయడంతో ఇక ఈ భామలను పట్టుకోవడం కష్టమే అనుకున్నారు. అవకాశాలన్నీ ఈ అందాల భామల చుట్టూనే ప్రదక్షిణం చేస్తాయని భావించారు. అయితే ఈ ఇద్దరి భామల్లో నిధి అంత స్పీడ్ చూపించలేదు. కోలీవుడ్ వైపు చూస్తూనే తెలుగులో 'హీరో' అనే ఒక సినిమా చేసింది. ఒక వైపున పవన్ కల్యాణ్ తో చేస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా సెట్స్ పై ఉండగానే ఆమె ఒక కొత్త హీరోతో సినిమా చేయడం ఆమెకే చెల్లింది. ఆ సినిమా ఆమె కెరియర్ కి ఏమైనా హెల్ప్ అయిందా అంటే అదీ లేదు. పోనీ ఈ సినిమా తరువాతైనా మిగతా ప్రాజెక్టులు ఏమైనా లైన్లో పెట్టిందా అంటే అదీ లేదు. ఇంత అందం పెట్టుకుని ఇంటి పట్టున కూర్చోవడం కూడా ఆమెకే చెల్లింది. ఇక నభా విషయానికి వస్తే .. అవకాశాలను ఎంత ఫాస్టుగా అందుకోవచ్చునో చూపించింది. 'డిస్కోరాజా' .. 'సోలో బ్రతుకే సో బెటర్' .. 'అల్లుడు అదుర్స్' .. 'మాస్ట్రో' సినిమాలను చకచకా చేసేస్తూ వెళ్లింది. అయితే ఈ సినిమాలన్నీ ఒక దాని తరువాత ఒకటిగా వచ్చాయి.. పోయాయి. సక్సెస్ లు మాత్రం ఎక్కడో ఏదో తట్టుకుని ఆగిపోయాయి. ఆ తరువాత నుంచి నభాకి కూడా అవకాశాలు లేవు. నిదానమే ప్రధానమన్నట్టుగా ఉన్న నిధి పరిస్థితి .. ఆలస్యం అమృతం విషం అన్నట్టుగా దూకుడుగా వెళ్లిన నభా పరిస్థితి ఒకేలా ఉంది. అందుకే అంటారు.. కొత్త కథానాయికలు వచ్చేలోగా కొంతైనా వెనకేసుకోవాలని!

# నివేదా థామస్ గ్యాప్ తీసుకుందా? లేక వచ్చిందా?



నివేదా థామస్.. ఈ డింపుల్ సుందరి గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. కేరళలో పుట్టిన ఈ అందాల భామ.. మలయాళ చిత్రంతో బాలనటిగా తన కెరీర్ని స్టార్ట్ చేసి ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. న్యాచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన జెంటిల్ మేన్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. తొలి సినిమాతోనే తన అందం అభినయం అంతకు మించిన టాలెంట్ తో ప్రేక్షకులను కట్టిపడేసిన నివేదా థామస్.. ఆపై తెలుగులో వరుస అవకాశాలను అందిపుచ్చుకుంది. ఈ క్రమంలోనే నిన్ను కోరి జై లవకుశ 118 బ్రోచేవారెవరురా వంటి హిట్ చిత్రాలను ఖాతాలో వేసుకుంది. మరోవైపు తమిళ మలయాళ భాషల్లోనూ నటించిన నివేదా.. గత కొంత కాలం నుండి చాలా సైలెంట్ గా ఉంటోంది. సోషల్ మీడియాలో తప్పా సినిమాల్లో కనిపించడం లేదు. ఈమె నుండి చివరిగా వచ్చిన చిత్రం వకీల్ సాబ్ . పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో వచ్చిన కోర్ట్ డ్రామా మూవీ ఇది. బాలీవుడ్ లో అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పింక్ సినిమాకు రీమేక్ గా వకీల్ సాబ్ ను రూపొందించారు. ఇందులో నివేదా థామస్ తో పాటు అంజలి అనన్య నాగళ్ల కీలక పాత్రలను పోషించారు. 2021లో విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే ఇందులో వేముల పల్లవిగా నటించిన నివేదా థామస్ కు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.




# ఘాటుగా వడ్డిస్తున్నా టూ లేట్ అమ్మడూ



ఉత్తరాది బ్యూటీ సిద్ధిక శర్మ పరిచయం అవసరం లేదు. నాని – కృష్ణవంశీ కాంబో తెరకెక్కించిన 'పైసా'లో హాటీగా మురిపించింది ఈ బ్యూటీ. నాక్కూడా ప్రకాష్ అంటే ఇష్టం... హీ ఈజ్ స్వీట్ హార్ట్!! అంటూ వచ్చీ రాని తెలుగు మాట్లాడి తెగ కవ్వించిన ఈ బ్యూటీ పైసా ఫ్లాపవ్వడంతో ఐపు లేకుండా పోయింది. టాలీవుడ్ కలలన్నీ మొదటి ప్రయత్నమే ఆవిరైపోవడంతో ఇక ముంబై పలాయనం చిత్తగించింది. అయితే అప్పుడు మిస్సయిన సిద్ధిక సోషల్ మీడియాల్లో మాత్రం ఫ్యాన్స్ కి టచ్ లోనే ఉంది. నిరంతరం ఈ భామ బికినీ బీచ్ ఫోటోలతో టచ్ లోనే ఉంటుంది. అందాల్ని ఆరాంగా తెరనిండుగా పరిచేసేందుకు ఏమాత్రం అభ్యంతరం చెప్పని ఈ ఉత్తరాది భామ లేటెస్ట్ ఫోటో షూట్ యూత్ వాట్సాపుల్లో.. సోషల్ మాధ్యమాల్లో జోరుగా వైరలవుతోంది. తాజాగా సిద్ధిక టాప్ లెస్ ఫోటోలు దుమారం రేపుతున్నాయి. తాజా ఫోటోషూట్ వీక్షించాక.. యూత్ చెలరేగుతోంది. ఏట వాలుగా అందాల వలలు విసురుతోంది! అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉత్తరాది పరిశ్రమలో సిద్ధికకు సరైన ఆఫర్లు లేవు. దీంతో ఇటు దక్షిణాదిపైనే పూర్తిగా దృష్టి సారించింది. జాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో లైమ్ లైట్ లోకి వచ్చి మోడలింగ్ లో బిజీ అయ్యాక అందరు భామల్లానే ఈ బ్యూటీ కూడా టాలీవుడ్ పై గురి పెట్టింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com